పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 5, 2019.

ఉత్తమ సమాజాన్ని తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు.

గురువారం ఉదయం సెప్టెంబర్ 5వ తేదీ గురుపూజోత్సవంలో భాగంగా జె.ఎన్.టి.యు., కాకినాడ అలుమ్ ని హాలులో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యం.పి. వంగా గీత మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజం యొక్క బాధ్యత తెలుస్తుందని, అలాంటి వారు సమాజ హితంకోసం ఎప్పుడూ పని చేస్తుంటారన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తాను చేస్తున్న వృత్తి ధర్మాన్ని గుర్తించి తమ వద్ద చదివే పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. పాఠశాలల్లో బోధించే విద్యా బోధన ప్రభావం బయటి సమాజంపై ఉంటుందన్నారు. కేవలం నామ మాత్రపు విద్యా బోధన వలన ఆ సమాజంలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయని యం.పి. తెలిపారు. సెల్ ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో వీటిని దూరంగా ఉంచే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాలల్లో మధ్యలో బడి మానేసిన వారిని తిరిగి తెచ్చే విధంగా ముఖ్యమంత్ర అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా 15,000 రూపాయలు ఆయా కుటుంబాలకు అందించనుండడం విద్యా విధానం నూతన ఒరవడికి తోహదం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలను, తత్వవేత్తగా ఆయన ఆదర్శాలను యం.పి. వంగా గీత కొనియాడారు.

శాసన మండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిర్దేశించిన పాఠ్యాంసాలను బోధించడమే కాకుండా, విద్యార్ధి ఎదుగుదలకు ప్రత్సహించే విధంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తికి అంకితమైన ప్రతి ఒక్కరూ వీటి ఔన్నిత్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఉందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గాడితప్పితే ఆ వృత్తి ఔన్నిత్యం ప్రశ్నార్ధకమవుతుందని యం.ఎల్.సి.పేర్కొన్నారు.

శాసన సభ్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజానికి ఎంతో నష్టం జరుగుతుందని, అలాంటి వృత్తిగల ఉపాధ్యయునికి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఆర్ధిక సంవత్సరంలో 14 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తరువాత గురువును దైవంగా భావించే విధానం చిరకాలంగా వస్తోందని, ఆధునిక సమాజంలో తల్లిదండ్రుల బాధ్యత తగ్గుతూ వస్తుందన్నారు. ఈ ధోరణి వల్ల ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. జిల్లాలో 2/3 శాతం ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 1/3వ వంతు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లాలో 66 శాతం పిల్లలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని, దీనిని చెక్కదిద్దవలసిన అవశ్యత ఉందన్నారు. గత సంవత్సరంలో 16 వేల మంది ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా ఈ సంవత్సరం 24 వేల మంది ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న వారు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధుల సంఖ్య పెరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు.

జిల్లా యం.పి. అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ గురుపూజోత్సవం ఆవశ్యకతను గుర్తించి ప్రతీ ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం, ఎస్.ఎస్.ఎ. పిఓ విజయ భాస్కర్, జడ్.పి. సిఇఓ యం.జ్యోతి మాట్లాడారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.ఫ్రాన్సిస్, కార్పొరేటర్ యన్.సుజాతతో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పాఠ్యాంశాలల్లో ప్రతిభ కనబర్చిన 101 మంది ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు.

( సమాచార శాఖ చే జారీ )